
సాక్షి
కర్నూలు
సోమవారం । 29 । ఏప్రిల్ । 2024



శాస్త్రోక్తంగా పల్లకీ సేవ

శ్రీశైలంటెంపుల్: భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్ల ఉత్సవమూర్తులకు ఆదివారం శాస్త్రోక్తంగా పల్లకీ సేవ నిర్వహించారు. ఉత్సవమూర్తులను పల్లకీలో ఉంచి ఆలయ ప్రదక్షిణ చేశారు.



మల్లన్నకు నృత్యార్చన

శ్రీశైలంటెంపుల్: శ్రీశైల ఆలయ నిత్యకళావేదికపై కాకినాడకు చెందిన వాగ్దేవి నృత్యాలయ నికేతన్ వారి సంప్రదాయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది.



.. పాపం చంద్రబాబుదే!

అలగనూరు రిజర్వాయర్‌ను పటిష్ట పరచకుండా టీడీపీ అధినేత చంద్రబాబు నిర్లక్ష్యం చేశారు. దీంతో కరకట్ట దెబ్బతిని రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. 8లో▸

న్యూస్‌రీల్

శ్రీమఠంలో దేవదాయశాఖ కమిషనర్



మంత్రాలయం: రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ సత్యనారాయణ ఆదివారం మంత్రాలయం వచ్చారు. గ్రామ దేవత మంచాలమ్మకు అర్చన చేశారు. రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి ప్రత్యేక పూజలు చేపట్టారు. పీఠాధిపతి సుబుధేంద్రతీర్థులు రాఘవేంద్రుల జ్ఞాపిక, శేషవస్త్రం, ఫల పూల మంత్రాక్షింతలతో ఆశీర్వచనాలు చేశారు. మంత్రాలయం క్షేత్రంలో కట్టడాలపై కమిషనర్ సంతృప్తి వ్యక్తం పరిచారు. ఆయనతోపాటు డిప్యూటీ కమిషనర్ గురుప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ సుధాకర్‌రెడ్డి, మఠం ఏఏవో మాధవశెట్టి, మేనేజర్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ మేనేజర్ ఐపీ నరసింహమూర్తి తదితరులు ఉన్నారు.

ఏపీసెట్‌కు 82 శాతం హాజరు



పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న ప్రొఫెసర్ ఎన్.టి.కె.నాయక్

కర్నూలు కల్చరల్: విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలల అధ్యాపకుల అర్హత పరీక్ష ఏపీ స్టేట్ ఎలిజిబిలిటీ టెస్ట్ -2024 ఆదివారం ప్రశాంతంగా జరిగింది. కర్నూలులోని తొమ్మిది కేంద్రాల్లో 3,883 మందికిగాను 3,172 (82 శాతం) మంది హాజరయ్యారని, 711 మంది గైర్హాజరయ్యారని ఏపీసెట్ రీజినల్ కో ఆర్డినేటర్, రాయలసీమ యూనివర్సిటీ రెక్టార్ ప్రొఫెసర్ ఎన్.టి.కె.నాయక్ తెలిపారు. రీజినల్ కోఆర్డినేటర్‌తో పాటు ఏపీ సెట్ స్పెషల్ అబ్జర్వర్, డాక్టర్ అబ్దుల్ హక్ ఉర్దూ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు పలు పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

నామినేషన్ల ఉపసంహరణకు గడువు నేటితో పూర్తి

కర్నూలు(సెంట్రల్): నామినేషన్ల ఉపసంహరణకు గడువు సోమవారంతో ముగుస్తుంది. జిల్లాలో కర్నూలుపార్లమెంట్‌తోపాటు కర్నూలు, పాణ్యం, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం, ఆదోని, ఆలూరు, పత్తికొండ నియోజకవర్గాల బరిలో ఉండేందుకు 132 మంది అభ్యర్థులు నామినేషన్లను వేశారు. ఏదైనా కారణంతో వారిలో నామినేషన్ల ఉపసంహరణకు శని, సోమ వారాల్లో అవకాశం ఉంది. అయితే శనివారం మాత్రం ఏ నియోజకవర్గంలో ఒక్కరూ కూడా తమ నామినేషన్‌ను వెనక్కి తీసుకోలేదు. సోమవారం కొన్ని నియోజకవర్గాల్లోనైనా నామినేషన్ల ఉపసంహరణ ఉంటుందని రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు మధ్యాహ్నం 3గ ంటల వరకు గడువు ఉంటుంది. ఆతరువాత బరిలో ఉండే అభ్యర్థుల తుది జాబితాను అధికారులు ప్రకటిస్తారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు కాకుండా స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులను కూడా కేటాయిస్తారు. కాగా.. కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గంలో 20 మంది, కర్నూలులో 27 మంది, పాణ్యంలో 14 మంది, పత్తికొండలో 11 మంది, కోడుమూరులో 16 మంది,ఎమ్మిగనూరులో 10 మంది, మంత్రాలయం 10, ఆదోని 11,ఆలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో 13 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు.

మిట్ట మధ్యాహ్నం 44 డిగ్రీల ఎండలో ఒక్కరు కూడా కదలకుండా నామినేషన్‌కు వచ్చిన కార్యకర్తలకు అందరికీ శిరస్సు వంచి నమస్కరిస్తున్నా... ఇది వైఎస్సార్‌సీపీ కార్యకర్తల పట్టుదలకు నిదర్శనం.

– కార్నర్ మీటింగ్‌లో కర్నూలు అభ్యర్థి ఇంతియాజ్ బాషా

తీవ్రమైన ఎండ నేపథ్యంలో పార్టీ శ్రేణులను దృష్టిలో పెట్టుకుని ఎక్కువ సమయం ప్రసంగించను.. కొద్ది సేపు అంతా నిలబడండి.

– వెళ్లిపోతున్న కార్యకర్తలనుద్దేశించి టీడీపీ ఎంపీ అభ్యర్థి నాగరాజు వ్యాఖ్యానించారు. కేవలం 3 నిముషాల వ్యవధిలో తన ప్రసంగాన్ని నామినేషన్ సందర్భంగా ముగించారు.

ఎండ ప్రచండం.. ప్రచారానికి ఆటంకం!



- మండే ఎండల్లో నాయకుల కార్యకర్తల ఆపసోపాలు
- ఉదయం, సాయంత్రం వేళల్లోనే అభ్యర్థుల ప్రచారం
- పట్టణాల్లో వాకర్స్‌తో కలసి మాటామంతి
- మద్దతు కోరుతున్న ప్రధాన పార్టీల నేతలు



కర్నూలులో వాకర్స్‌ను ఓటు వేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ఇంతియాజ్ (ఫైల్)

కర్నూలు: ఎండల తీవ్రత అధికంగా ఉండటంతో మండల స్థాయి నాయకులు సైతం బయటకు వెళ్లేందుకు ఆసక్తి చూపకపోవడంతో అభ్యర్థులు బతిమాడాల్సి వస్తోంది. మండే ఎండలు అభ్యర్థుల ప్రచారానికి అడ్డంకిగా మారాయి. కార్యకర్తలు సైతం ఎండలో బయటకు రావడానికి జంకుతున్నారు. దీంతో జన సమీకరణతో పని లేకుండా గంపగుత్తగా ఒకే చోట వందల సంఖ్యలో ఎలాంటి ప్రయత్నం లేకుండా ఓటర్లు ఉండే ప్రాంతాలు ఎంచుకుని అభ్యర్థులు రోడ్ షోలు, ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

మిగిలింది 13 రోజులే...

ఎన్నికల్లో కీలక ఘట్టమైన నామినేషన్లు, పరిశీలన ప్రక్రియ పూర్తి కావడంతో ఇక ప్రచారం మరింత వేడెక్కనుంది. మరోవైపు రోజురోజుకు పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో అభ్యర్థులు, పార్టీ శ్రేణులు సతమతమవుతున్నారు. పూర్తిగా క్షేత్రస్థాయిలో నిమగ్నమవ్వాల్సిన సమయం ఆసన్నమైన తరుణంలో అభ్యర్థులు, పార్టీల నేతలకు ఎండ ఓ సవాలుగా మారింది. కేవలం 13 రోజులు మాత్రమే ప్రచారానికి మిగిలి ఉండటంతో జోరు పెంచేందుకు అభ్యర్థులు సిద్ధమవుతున్నప్పటికీ వేసవి తీవ్రతను ఎలా అధిగమించాలి? ప్రచారానికి పార్టీ శ్రేణులను సమీకరించాల్సి వస్తే మధ్యాహ్న సమయం వరకు ప్రచారం చేయడం సాధ్యమేనా అనే ప్రశ్నలతో తర్జనభర్జన పడుతున్నారు. జిల్లాలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీలకు చేరువలో ఉండి నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. ఉదయం 9 గంటల నుంచే సూర్యప్రతాపం మొదలవుతోంది. మధ్యాహ్నం 12 గంటలు దాటగానే రహదారులు నిర్మానుష్యంగా మారుతున్నాయి. సాయంత్రం 5 గంటల వరకు ఉష్ణతాపం తగ్గడం లేదు. దీంతో ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన పార్టీ అభ్యర్థులు సభలు, సమావేశాలు, రోడ్‌షోలు, కార్నర్ మీటింగ్‌ల నిర్వహణకు కార్యాచరణ రూపొందించుకున్నారు. కర్నూలు లోక్‌సభ నియోజకవర్గానికి 20 మంది, 7 శాసనసభ నియోజకవర్గాలకు 113 మంది వివిధ పార్టీలకు చెందిన వారితో పాటు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు.

జిల్లాలో వారం రోజులుగా ఉష్ణోగ్రతలు ఇలా...

ఈనెల 22వ తేదీ	43.4
23వ తేదీ	43.2
24వ తేదీ	43.1
25వ తేదీ	43.7
26వ తేదీ	44.0
27వ తేదీ	44.5
28వ తేదీ	45.2

వీరంతా ఇప్పటికే ప్రచారాలు సాగిస్తున్నప్పటికీ ఎండ, వేడి, ఉక్కపోతను దృష్టిలో పెట్టుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే ప్రచారాలు నిర్వహిస్తున్నారు.

సభలు, సమావేశాల నిర్వహణపై ప్రభావం

ఎండల కారణంగా నమోదవుతున్న అధిక ఉష్ణోగ్రతలు రాజకీయ పార్టీల సమావేశం నిర్వహణపై ప్రభావం చూపుతున్నాయి. పార్టీ శ్రేణులను సమీకరించడం, సమన్వయం చేయడం ఒక ఎత్తయితే, వారిని క్షేత్రస్థాయిలో ప్రచారంలో నిమగ్నమయ్యేలా చూడటం కొంత ఇబ్బందిగానే మారింది. ఎన్నికల తేదీ వరకు ఎండల ప్రభావం ఉంటుండటంతో సాయంత్రం వేళల్లో సభలు, కార్నర్ మీటింగ్‌లు, వార్డు పర్యటనలు నిర్వహించే అవకాశం ఉంటుందని ప్రధాన పార్టీల నాయకులు చెబుతున్నారు.

ఖర్చులు భారీగా...

ప్రస్తుతం బయటకు వెళ్లాలంటే ఎండ తక్కువ ఉన్నప్పుడే చూసుకుని వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ఇటీవల కర్నూలులో టీడీపీ సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. అయితే కార్యకర్తలు అనుకున్న సమయం దాటి అరగంట అయినప్పటికీ ఎవరూ రాలేదు. దీంతో ఏమైందని ఆరా తీస్తే ఎండలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్య నాయకులు ఆలస్యంగా వస్తారని చెప్పినట్లు ద్వితీయ శ్రేణి నాయకులు వెల్లడించారు. దీంతో అనుకున్న సమయానికి రెండు గంటలు ఆలస్యంగా సమావేశం జరిగింది. అయితే వాతావరణానికి తగ్గట్టుగా ఛాయ్‌కి బదులు మజ్జిగ పంపిణీ చేయడం వల్ల ఖర్చు తడిసి మోపెడైందని నిర్వాహకులు ఆవేదన చెందినట్లు సమాచారం.

వాకర్స్‌తో మాటామంతి

ఎండ వేడి, ఉక్కపోతను దృష్టిలో ఉంచుకుని పట్టణ ప్రాంతాల్లో ప్రధాన పార్టీల అభ్యర్థులు ఉదయమే వాకర్స్‌ను కలుసుకుని వారితో మాటలు కలుపుతూ మద్దతు కోరుతున్నారు. వాకింగ్ చేసే ప్రాంతాల్లో యువకులు, వృద్ధులు, మహిళా ఓటర్లను అధిక సంఖ్యలో కలిసే అవకాశం ఉన్నందున బరిలో ఉన్న అభ్యర్థులు వాకింగ్ ప్రాంతాలను ఎంచుకుని ప్రచారంలో భాగంగా మద్దతును కూడగట్టుకుంటూ ఎండ తీవ్రత పెరిగేలోగా ఇళ్లకు చేరుకుంటున్నారు.

'సన్'డే విశ్వరూపం

- పలు మండలాల్లో 45 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు

కర్నూలు(అగ్రికల్చర్): ఎండలు, వడగాడ్పుల తీవ్రత మరింత పెరగడంతో ఉమ్మడి కర్నూలు జిల్లా ఉక్కిరి బిక్కిరి అవుతోంది. రెండు జిల్లాలు నిప్పుల కుంపటిని తలపిస్తున్నాయి. పగటి ఉష్ణోగ్రతలే కాదు.. రాత్రి ఉష్ణోగ్రతలు కూడా వేగంగా పెరుగుతున్నాయి. ఆదివారం భానుడు మరింత ఉగ్రరూపం దాల్చాడు. పలు మండలాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నందికొట్కూరులో 45.9 డిగ్రీలు, బనగానపల్లిలో 45.8, జోన్‌లో 45.8, ఆత్మకూరులో 45.6, మహానందిలో 45.6, గూడూరులో 44.5. కల్లూరులో 45.4, రుద్రవరంలో 45.4, కొత్తపల్లిలో 45.2, కోడుమూరులో 45.3, కర్నూలులో 45.2, ఆళ్లగడ్డలో 45.1 డిగ్రీల ప్రకారం ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. కర్నూలు నగరంలో గతంలో ఎప్పుడూ లేని విధంగా పగటి ఉష్ణోగ్రత 45.2, రాత్రి ఉష్ణోగ్రత 30.3 డిగ్రీలు ఉండటం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.

వైభవంగా సామూహిక వివాహాలు



పెద్దహ్యాటలో ఒక్కటైన జంటలు

హొళగుంద: మండల పరిధిలోని పెద్దహ్యాట గ్రామంలోని విరుపాక్షస్వామి దేవాలయం ఆవరణలో ఆదివారం సామూహిక వివాహాల కార్యక్రమం వైభవంగా జరిగింది. గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త ఆనందగౌడ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 17 నిరుపేద నూతన జంటలు ఒక్కటయ్యాయి. కార్యక్రమానికి వధువరుల బంధువులు, కుటుంబ సభ్యులతో పాటు గ్రామపెద్దలు పెద్ద ఎత్తున హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

స్ట్రాంగ్‌రూమ్‌ల్లో మౌలిక వసతులు

కర్నూలు(సెంట్రల్): రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్‌ల్లో పూర్తి స్థాయిల్లో మౌలిక వసతులను కల్పించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆర్వోలను ఆదేశించారు. ఆదివారం ఉదయం, సాయంత్రం ఆమె రాయలసీమ యూనివర్సిటీలో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్‌రూమ్‌లు, కౌంటింగ్ కేంద్రాల్లో జరుగుతున్న మౌలిక వసతుల కల్పన పనులను జిల్లా ఎస్పీ జి.కృష్ణకాంత్, అన్ని నియోజకవర్గాల ఆర్వోలతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అన్ని నియోజకవర్గాల స్ట్రాంగ్, కౌంటింగ్ హాళ్లలో పనులు పెండింగ్‌లో లేవని ఆర్వో సర్టిఫై చేసి తనకు నివేదికను సమర్పించాలన్నారు. పోలింగ్ సామగ్రి స్వీకరించే ప్రాంతం..వాటిని భద్రపరిచే ప్రాంతాల్లో రెయిన్ ప్రూఫ్ షెడ్లను ఏర్పాటు చేయాలన్నారు. పోలింగ్ సామగ్రితో వచ్చే సిబ్బంది డ్రాప్ పాయింట్ నుంచి పోలింగ్ సామగ్రిని అందజేసే చోటికి ఎటువంటి ఇబ్బంది లేకుండా వెళ్లేలా పెద్ద పెద్ద సైన్ బోర్డ్స్, లైట్లను ఏర్పాటు చేయాలన్నారు. అవసరం ఉన్న ప్రతి చోటా బారికేడ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్వోలు నారపురెడ్డి మౌర్య, భార్గవ్‌తేజ, శివ్ నారాయణ్ శర్మ, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ చల్లా కల్యాణి పాల్గొన్నారు.



స్ట్రాంగ్ రూమ్‌ల్లో ఏర్పాట్లపై చర్చిస్తున్న కలెక్టర్ సృజన, ఎస్పీ కృష్ణకాంత్

పోస్టల్ బ్యాలెట్.. హోం ఓటింగ్‌కు సన్నద్ధం

- మే 5 నుంచి 8వ తేదీ వరకు ఫెసిలిటేషన్ సెంటర్‌లో పోస్టల్ బ్యాలెట్
- మే 6 నుంచి 8వ తేదీ వరకు హోం ఓటింగ్
- జిల్లాలో పోస్టల్ బ్యాలెట్ కోసం 17,352 మంది ఉద్యోగుల దరఖాస్తు

నియోజకవర్గం	ఫారం12 దరఖాస్తుల సంఖ్య	ఫారం-12డీ దరఖాస్తుల సంఖ్య	ఫారం-12డీ అత్యవసర సర్వీసులు	మొత్తం దరఖాస్తుల సంఖ్య
కర్నూలు	2,883	53	174	3,110
కోడుమూరు	2,204	151	206	2,561
పత్తికొండ	1,094	118	99	1,311
ఆలూరు	800	228	72	1,100
ఆదోని	1,544	63	241	1,848
ఎమ్మిగనూరు	2,128	171	110	2,409
మంత్రాలయం	345	81	44	470
పాణ్యం	4,065	159	319	4,543
ఇతర జిల్లాలు	2,862	0	302	3,164
ఇతర రాష్ట్రాలు	35	0	6	41
ఇతర జిల్లాలు, రాష్ట్రాల మొత్తం	2,897	0	308	3,205
మొత్తం	17,960	1,024	1,573	20,557

కర్నూలు(సెంట్రల్): పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు, హోం ఓటింగ్ ద్వారా వృద్ధులు, అనారోగ్యంతో బాధపడేవారు ఓటు హక్కు వినియోగించుకునేందుకు జిల్లా ఎన్నికల సంఘం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతానికి భిన్నంగా పోస్టల్ బ్యాలెట్ కోసం ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. 85 ఏళ్లు దాటిన వృద్ధులు, అనారోగ్యంతో బాధపడే వారు ఇంటి దగ్గర ఉండే ఓటు వేసేలా కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవడంతో అందుకు అనుగుణంగా క్షేత్రస్థాయిలో ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా.. పోస్టల్ బ్యాలెట్ కోసం జిల్లాలో 17,352 మంది, ఇతర జిల్లాలు, ఇతర రాష్ట్రాల వారు 2,897 మంది దరఖాస్తు చేసుకున్నారు.

ఫెసిలిటేషన్ కేంద్రాల ఏర్పాటు...

గతంలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, అత్యవసరసేవల్లో పనిచేసే 33 శాఖల ఉద్యోగులు ఇంటి నుంచే పోస్టల్ బ్యాలెట్‌ను ఆర్వోలకు పంపేవారు. అయితే కొన్ని అనుమానాల నేపథ్యంలో ఈసారి పోస్టల్ బ్యాలెట్ కోసం ప్రత్యేకంగా ప్రతి నియోజకవర్గంలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఫెసిలిటేషన్ కేంద్రాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, మీడియా ప్రతినిధులు, ఇతరులు ఉంటారు. బ్యాలెట్ విధానంలో ఓటు వేసేలా ఫెసిలిటేషన్ కేంద్రాలు ఉంటాయి. ఫామ్-12 కింద జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో 15,063 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకున్నారు. వీరికి ఏ నియోజకవర్గం పరిధిలో అక్కడ ఫెసిలిటేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేసి మే 5,6,7,8 తేదీల్లో ఓటు వేసే విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు.

పోస్టు ద్వారా పంపాలి....

పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఉద్యోగుల్లో అత్యవసర సేవల్లో పనిచేసే 33 శాఖల ఉద్యోగులు ఉంటారు. వీరుమాత్రం పోస్టల్ బ్యాలెట్‌ను పోస్టు ద్వారా ఆర్వోలకు అందేలా పంపాలి. జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో 1,265 మంది దరఖాస్తు చేసుకున్నారు.

ఓటింగ్ సెటప్‌ను ఇంటికే..

85 ఏళ్లకుపైబడిన వారు, 40 శాతం అనారోగ్యంతో బాధపడే వారికి కేంద్ర ఎన్నికల సంఘం హోం ఓటింగ్ అవకాశాన్ని కల్పించింది. జిల్లాలో బీఎల్‌ఓలు ఇంటింటా తిరిగి 888 మందితో ఫామ్-12డీ ద్వారా హోం ఓటింగ్ కోసం ఆప్షన్ తీసుకున్నారు. హోం ఓటింగ్ కోసం ఓటింగ్ సెటప్‌ను ఎంపిక చేసిన ఓటరు ఇళ్ల దగ్గరకే తీసుకెళ్లి రహస్యంగా ఓటు వేయిస్తారు. ఇందుకోసం ఎన్నికల సంఘం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తోంది. మే 6, 7, 8 తేదీల్లో హోం ఓటింగ్ కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

పోస్టల్ బ్యాలెట్

ఇతర జిల్లాలకు సంబంధించిన ఉద్యోగులు వారు ఎక్కడైతే పని చేస్తున్నారో అదే జిల్లాలోనే పోస్టల్ బ్యాలెట్ ఓటు వేయాల్సి ఉంటుంది. అయితే ఆ పోస్టల్ బ్యాలెట్‌ను అధికారులు తరువాత ఆ ఉద్యోగి సొంత జిల్లాలోని సంబంధిత ఆర్వోకు పంపాల్సి ఉంటుంది. కర్నూలు జిల్లాలో పనిచేస్తున్న ఇతర జిల్లాల ఉద్యోగులు 3,164 మంది ఉన్నారు. జిల్లాలో పనిచేసే ఇతర రాష్ట్రాల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఉండదు.

మే నెలలోనూ పింఛన్‌దారులకు కష్టాలే!

- డీబీటీ ద్వారా పింఛన్ల పంపిణీ
- చాలామందికి బ్యాంకు ఖాతాలు లేవు
- 5వ తేదీ వరకు పంపిణీ కార్యక్రమం
- టీడీపీ నేతల కుట్రలపై లబ్ధిదారుల మండిపాటు

కర్నూలు(అగ్రికల్చర్): టీడీపీ నేతల కుట్రలు, కుతంత్రాల కారణంగా పింఛన్‌దారుల కష్టాలు తొలగిపోలేదు. మే నెలలో కూడా పింఛన్ పొందేందుకు అవస్థలు తప్పేలా లేవు. దాదాపు ఐదేళ్లుగా వార్డు, గ్రామ వలంటీర్ల ద్వారా ఇంటింటికి చేరుతున్న పింఛన్‌ను అడ్డుకున్నది టీడీపీ వారేనన్న విషయం అందరికీ తెలిసిందే. వలంటీర్లతో ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందనే అక్కసుతో టీడీపీ అధినేత చంద్రబాబు శిష్యుడు నిమ్మగడ్డ రమేష్‌కుమార్ కోర్టులను, ఎన్నికల కమిషన్‌ను ఆశ్రయించారు. పింఛన్ల పంపిణీతో సహా సంక్షేమ పథకాల అమలులో వలంటీర్లను వినియోగించరాదని, వారిని పూర్తిగా పక్కన పెట్టాలని ఎన్నికల కమిషన్ ఆదేశాలు ఇచ్చింది. దీంతో పింఛన్‌దారులకు మొదటిసారిగా ఏప్రిల్ నెలలో కష్టాలు మొదలయ్యాయి. ఎర్రటి ఎండలో ముదిమి వయస్సులో పింఛన్ కోసం రోడ్డు ఎక్కాల్సిన దుస్థితి వచ్చింది. 45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్న సమయంలోసచివాయాలకు వెళ్లాల్సి రావడంతో వడదెబ్బ, ఇతర కారణాలతో 35 మంది మృత్యువాత పడ్డారు. టీడీపీ నేతల కుట్రల ఫలితంగా మే నెలలో కూడా పింఛన్‌ల పంపిణీలో ఇబ్బందులు ఎదుర్కోక తప్పని పరిస్థితి ఏర్పడింది. అయితే మే నెల పింఛన్ల పంపిణీలో అధికారులు కొన్ని మార్పులు చేశారు.

నగదు బదిలీ సాధ్యమేనా?

పింఛన్ల పంపిణీలో మే నెల డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ విధానాన్ని అమలు చేస్తున్నారు. లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా పింఛన్ మొత్తం బదిలీ చేయనున్నారు. దివ్యాంగులు, తీవ్ర అనారోగ్యంగా బాధపడుతున్న వారు, మంచం పట్టి వీల్‌ఛైర్‌కు పరిమితమైన వారు, సైనిక్ సంక్షేమ పింఛన్లు పొందుతున్న వారికి గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు ఇంటిదగ్గరే పింఛన్లు పంపిణీ చేస్తారు. మిగిలిన కేటగిరీ పింఛన్‌దారులకు డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ చేస్తారు. డీబీటీ పరిధిలోకి రాని వారికి మాత్రం 3వ తేదీ నుంచి నగదు రూపంలో ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేస్తారు. చాలా మంది పింఛన్‌దారులకు బ్యాంకు ఖాతాలు లేవు. డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాలకు నగదు బదిలీ ఎంతవరకు విజయవంతం అవుతుందనే ప్రశ్న తలెత్తుతోంది. లంచన్‌గా ఒకటో తేదీనే పింఛన్ సొమ్ము చేతితో పడితే ఆ ఆనందమే వేరు. డీబీటీ ద్వారా బ్యాంకు ఖాతాలకు జమ చేస్తే నగదు కోసం మళ్లీ బ్యాంకులకు వెళ్లకతప్పని పరిస్థితి ఏర్పడుతుంది. అవ్వాతాతలు, వితంతువులైన అక్కచెల్లెమ్మలు, ఇతర పింఛన్‌దారులకు టీడీపీ నేతల కుట్రలతో కష్టాలు మొదలయ్యాయనేది బహిరంగ రహస్యమే. తమకు కష్టాలను తెచ్చి పెట్టిన వారికి ఓటుద్వారా బుద్ధి చెబుతామని అవ్వాతాతలు స్పష్టం చేస్తున్నారు. మే నెల పింఛన్ల పంపిణీ 5వ తేదీ వరకు జరగనుంది. మే నెలలో ఉమ్మడి కర్నూలు జిల్లాలో 4,68,742 పింఛన్‌లకు రూ.139.82 కోట్ల నిధులు విడుదల అయ్యాయి. కర్నూలు జిల్లాలో 2,46,340 పింఛన్లకు రూ.73,74,49,500, నంద్యాల జిల్లాలో 2,22,402 పింఛన్‌లకు రూ.66,08,47,000 పంపిణీ చేయనున్నారు.



సచివాలయాలకు రావాల్సిన అవసరం లేదు

- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన

కర్నూలు(సెంట్రల్): లబ్ధిదారులు ఎవరూ పింఛన్ కోసం గ్రామ, వార్డు సచివాయాలకు రావాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన తెలియజేశారు. సామాజిక భద్రత పింఛన్ పంపిణీ అంశంపై స్పెషల్ సీఎస్ అజయ్‌జైన్, పీఆర్ అండ్ ఆర్‌డీ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్‌కుమార్ ఆదివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సమీక్ష అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో పింఛన్‌దారులు ఎవరూ పింఛన్ కోసం గ్రామ, వార్డు సచివాలయాలకు రావాల్సిన అవసరం లేదన్నారు. దివ్యాంగులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారు, మంచానికే పరిమితమైన వారు, వీల్ ఛైర్‌లో ఉన్న వారు, సైనిక సంక్షేమ పింఛన్ పొందుతున్న వారు, వితంతువులకు సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దనే పింఛన్ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మిగిలిన వారికి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోనే పింఛన్ జమ చేస్తామన్నారు. ఎవరికైనా బ్యాంకు ద్వారా చెల్లించలేని పక్షంలో ఇంటివద్దకే పింఛన్ తెచ్చి ఇవ్వడానికి ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ట్రైనీ కలెక్టర్ చల్లా కళ్యాణి,జెడ్పీ సీఈఓ నాసరరెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సలీం బాషా పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఎండలకు బొగ్గుల బోగీలో మంటలు


గూడ్స్ బోగీలో నుంచి వస్తున్న పొగ

చిప్పగిరి: మండలంలోని నేమకల్లు రైల్వే స్టేషన్‌కు ఆదోని వైపు నుంచి బొగ్గుతో వచ్చిన గూడ్స్ రైలు బోగిలో ఆదివారం మంటలు చెలరేగాయి. పొగలు వ్యాపించడంతో గమనించిన రైల్వే సిబ్బంది గూడ్స్ బండిని ఆపి విద్యుత్ తొలగించారు. ఫైరింజన్ సహాయంతో మంటలు ఆర్పివేశారు. అధిక ఉష్ణోగ్రతతో బొగ్గు రాపిడి సంభవించి బొగ్గు బోగిలో మంటలు చెరేగాయని రైల్వే అధికారులు తెలిపారు. రైళ్ల రాకపోకలు యథాతథంగా జరిగాయని పేర్కొన్నారు.

తెర్నేకల్ వైద్యాధికారి ఆత్మహత్య


మృతిచెందిన మెడికల్ ఆఫీసర్ షేక్ అతఉల్లా

బొమ్మలసత్రం: దేవనకొండ మండలం తెర్నేకల్ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ షేక్ అతఉల్లా (25) ఆత్మహత్యకు పాల్పడ్డారు. తాలుకా పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల పట్టణంలోని వన్‌టౌన్ పరిధిలోని పోస్టాఫీస్ వద్ద నివాసముంటున్న షేక్ గని అసద్ మౌదుదీ పట్టణంలోని రాజ్ థియేటర్ వద్ద సైకిల్‌షాప్ నిర్వహిస్తున్నాడు. షాపు నడుపుతూనే తన కుమారుడు షేక్ అతఉల్లాను ఎంబీబీఎస్ చదివించారు. ఈయన దేవనకొండ మండలం తేర్నెకల్ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్‌గా ఇటీవల విధుల్లో చేరారు. ఆదివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన డాక్టర్ సాయంత్రం నంద్యాల చిన్న చెరువులో శవమై కనిపించాడు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి వద్ద లభించిన గుర్తింపు కార్డుల ఆధారంగా కుటుంబీకులకు సమాచారం ఇచ్చారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఆత్మహత్యకు గల కారణాలు విచారణలో వెలుగులోకి రానున్నాయి.


ఆదోని టౌన్: ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కొదలపేట ముస్లింలు


దోన్: రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన దోన్ పట్టణానికి చెందిన టీడీపీ కార్యకర్తలు


బనగానపల్లె రూరల్: ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన రామతీర్థం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు

చేరికల పర్వం.. విజయంపై నమ్మకం

ఎన్నికల సమయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతోంది. ఆ పార్టీ నేతలు ప్రజలతో మమేకమవుతూ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. అవినీతికి తావివ్వకుండా ఐదేళ్ల పాటు ఇంటింటికీ అందించిన సంక్షేమ పథకాల గురించి వివరిస్తూ ఓటు అభ్యర్థిస్తున్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా పల్లెలను, పట్టణాలను అభివృద్ధి చేశామని.. మళ్లీ గెలిపిస్తే ప్రగతి పరుగులు పెట్టిస్తామని హామీ ఇస్తున్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంపై నమ్మకంతో టీడీపీని వీడి చాలా మంది అధికార పార్టీలో చేరుతున్నారు. జనసేన పార్టీపై విశ్వాసం సన్నగిల్లి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు సైతం వైఎస్సార్‌సీపీ కండువాలు వేసుకుంటున్నారు. ప్రజలకు మంచి చేస్తున్న వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతారనే నమ్మకం ప్రతి ఒక్కరిలోనూ కనిపిస్తోంది.

–సాక్షినెట్‌వర్క్


పాణ్యం: కొండజూటూరులో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నాయకులు


మద్దికెర: మండలంలో ప్రచారం నిర్వహిస్తున్న పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి


ఎమ్మిగనూరుటౌన్: ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన కనకవీడు పేట టీడీపీ నాయకులు


జూపాడుబంగ్లా: తంగడంచ గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి


కోసిగి: ప్రచారంలో భాగంగా కోసిగి మండలంలో ప్రసంగిస్తున్న వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎంపీ అభ్యర్థి బీవై రామయ్య, చిత్రంలో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి


ఆలూరు రూరల్: వైఎస్సార్‌సీపీలో చేరిన అరికెర టీడీపీ మాజీ సర్పంచ్ తిరుమలరెడ్డితో పాటు మరికొందరికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న విరూపాక్షి


కొత్తపల్లి: గోకవరం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో వృద్ధురాలిని ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి దారా సుధీర్


ఆత్మకూరు: శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి తనయుడు శిల్పా కార్తీక్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలోకి చేరిన టీడీపీ కార్యకర్తలు


నంద్యాల: వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి శిల్పా మోహన్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన 5వ వార్డుకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు


సి.బెళగల్: వైఎస్సార్‌సీపీ కోడుమూరు నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ ఆదిమూలపు సతీష్, పార్టీ నేత కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరిన జనసేన నాయకులు, కార్యకర్తలు

వైఎస్సార్‌సీపీకి మాలల సంపూర్ణ మద్దతు

- దళితులను విడగొట్టింది చంద్రబాబే
- టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీలకు తీరని ద్రోహం
- రాష్ట్ర జేఏసీ ఛైర్మన్ కాసారపు వెంకటేష్

కర్నూలు(అర్బన్): సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి మాలల సంపూర్ణ మద్దతు ఉంటుందని మాల విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు, మాల సంఘాల జేఏసీ ఛైర్మన్ కాసారపు వెంకటేష్ అన్నారు. ఆదివారం స్థానిక కార్యాలయంలో జరిగిన ముఖ్య నేతల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలుగు దేశం హయాంలో దళితులను గుర్రాలతో తొక్కించి అత్యంత పాశవికంగా దాడులు చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. కారంచేడులో మాదిగలను ముక్కలు ముక్కలుగా నరికి గోనెసంచుల్లో కుక్కి కాలువల్లో పడవేశారన్నారు. ఈ ఘటనపై మాదిగలకు అండగా మాలలు దేశ వ్యాప్తంగా ఉద్యమంలో కీలకపాత్ర పోషించారన్నారు. ఈ ఐక్యతను సహించలేని తెలుగుదేశం పార్టీ ఎస్సీలను విభజించిందన్నారు. టీడీపీ హయాంలో ఎస్సీ, ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టులను తొక్కిపెట్టి ఆయా వర్గాలకు చెందిన నిరుద్యోగులకు తీరని ద్రోహం చేసిందన్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే దళితులపై దాడులు మరింత పెరిగే ప్రమాదం ఉందన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాలనలో అనేక సంక్షేమ పథకాలు పారదర్శకంగా అర్హులైన దళితులందరికీ అందుతున్నాయన్నారు. విద్యకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల నేడు వేల సంఖ్యలో దళిత, గిరిజన బిడ్డలు ఉన్నత విద్యను చదివి మంచి ఉద్యోగాలు పొందుతున్నారన్నారు. ఎన్‌డీఏ కూటమి అధికారంలోకి వస్తే భారత రాజ్యాంగాన్ని మారుస్తారని, ఈ అంశంపై దళిత మేధావులు, పెద్దలు జాగ్రతగా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు. ప్రస్తుత ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలకు దళిత వర్గాలు మద్దతు పలికి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా మహేంద్రబాబు


మహేంద్రబాబును అభినందిస్తున్న జిల్లా వ్యవసాయ ఉద్యోగుల సంఘం నేతలు

కర్నూలు(అగ్రికల్చర్): రాష్ట్ర వ్యవసాయ ఉద్యోగుల సేవా సంఘం కార్యవర్గంలో ఉమ్మడి కర్నూలు జిల్లాకు స్థానం దక్కింది. ఆదివారం ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ ఉద్యోగుల సేవా సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు విజయవాడలో ఏకగ్రీవంగా జరిగాయి. నంద్యాల జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంలో సీనియర్ అసిస్టెంటుగా పని చేస్తేన్న మహేంద్రబాబు రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వ్యవసాయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సర్వీస్ సమస్యలు, పదోన్నతుల సమస్యలు తదితర వాటిని సంఘం నేతల ద్వారా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికైన మహేంద్రబాబును ఉమ్మడి కర్నూలు జిల్లా జేఏసీ చైర్మన్ వీసీహెచ్ వెంగళ్‌రెడ్డి, జిల్లా వ్యవసాయ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రవిప్రకాశ్‌రావు, ఎంసీ కాశన్న, టైపిస్ట్, స్టెనోగ్రాఫర్స్ అసోషియేషన్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి బీసీ శంకర్‌నాయక్ అభినందించారు.

ప్రకటన

Rc.No.G1/576601/2023

సాధారణ ఎన్నికలు 2024కు ప్రకటించిన షెడ్యూలు ప్రకారం, **భారత ఎన్నికల సంఘం 137 కర్నూలు, 143 కోడుమూరు (SC), 144 ఎమ్మిగనూరు & 145 మంత్రాలయం (04 సంఖ్య)** అసెంబ్లీ నియోజకవర్గాలకు జనరల్ అబ్జర్వర్‌గా **శ్రీ P.C జాఫర్ (IAS:2003)** గారిని నియమించింది.

పై నియోజకవర్గాల్లోని ఎన్నికలకు సంబంధించి ఎవరైనా ఫిర్యాదును సమర్పించాలని భావిస్తే, ఈ క్రింది విధంగా సాధారణ పరిశీలకుడిని సంప్రదించవచ్చు.

మొబైల్/వాట్సాప్: 6300932374

ఆఫీస్: R & B స్టేట్‌గెస్ట్ హౌస్, STBC కాలేజీ రోడ్, కర్నూలు (పబ్లిక్ మీటింగ్ గంటలు: 03:00 PM TO 07:00 PM వరకు)

రిటర్నింగ్ అధికారి, 137-కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గం & మున్సిపల్ కమిషనర్, KMC.

అలగనూరు పాపం చంద్రబాబుదే!

- 2017లో కుంగిన కట్టలు..ఆనాడే భద్రతపై సూచనలు చేసిన నిపుణులు
- అదిగో..ఇదిగో అంటూ పట్టించుకోని టీడీపీ ప్రభుత్వం
- 2021లో రాష్ట్ర ప్రభుత్వం రూ.3.6 కోట్లతో మరమ్మతులు చేయాలని నిర్ణయం
- మరమ్మతులు చేసినా భద్రతపై అనేక అనుమానాలు వ్యక్తం చేసిన నిపుణులు
- నిపుణుల సలహా, సూచనలతో శాశ్వత పనులకు రూ.26 కోట్లతో ప్రతిపాదనలు


కుంగిన అలగనూరు రిజర్వాయర్ రివిట్‌మెంట్


మరమ్మతుల కోసం తవ్విన దృశ్యం


మరమ్మతుల కోసం తొలగించిన రివిట్‌మెంట్

కర్నూలు సిటీ: కేసీ కెనాల్ నీటిని నిల్వ చేసేందుకు ఉన్న ఏకైక రిజర్వాయర్ అలగనూరు. ఈ రిజర్వాయర్ కరకట్టలు 2015 నుంచి కుంగిపోతున్నా అప్పట్లో అధికారంలో ఉన్న టీడీపీ అధినేత చంద్రబాబు పట్టించుకోలేదు. రిజర్వాయర్‌కు మరమ్మతులు చేసి రివిట్‌మెంట్‌ను సరి చేయాలని జల వనరుల శాఖ ఇంజినీర్లు 2017లో సూచించినప్పటికీ కాలయాపన చేశారు. దీంతో రిజర్వాయర్‌పై ఆధారపడిన రైతులు, ప్రజలు సాగు, తాగు నీటికి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 2021లో రిజర్వాయర్ కరకట్ట పనులు చేసేందుకు రూ.3.60 కోట్లు కేటాయించింది. అయితే ఈ పనులు చేపట్టినా కూడా ప్రయోజనం ఉంటుందా అనే అనుమానాలతో డ్యాం సేఫ్టీ ఇంజినీర్లతో పరిశీలన చేయించింది. రిజర్వాయర్ చుట్టూ మట్టి పటుత్వ పరీక్షలు చేసిన ఇంజినీర్లు.. 2017లోనే మరమ్మతులు చేసి ఉంటే కరకట్ట దెబ్బతినేది కాదని, చుట్టూ ఉండే మట్టి నమూనాల పరీక్షల్లో వచ్చిన ఫలితాల ప్రకారం పూర్తిస్థాయిలో బండ్‌ను తొలగించి కొత్తగా చేపట్టాలని నివేదికలు ఇచ్చారు. ఈ నివేదికల ప్రకారం మొత్తం కట్ట పునాది నుంచి పునఃనిర్మాణానికి రూ.26 కోట్లతో ప్రభుత్వానికి కేసీ ఇంజినీర్లు ప్రతిపాదనలు పంపారు.

నాటి నిర్లక్ష్యమే శాపం

టీడీపీ హయాంలో అలగనూరు రిజర్వాయర్ పనులు చేసింటే కోటి రూపాయలతో పూర్తయ్యేవి. నేడు ఈ ఖర్చు రూ.26 కోట్లకు చేరింది. మిడ్తూరు మండలం అలగనూరు గ్రామం దగ్గర కేసీ కెనాల్ 119 కి.మీ దగ్గర అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ 2.65 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించారు. మొదటగా 2015లోనే కట్ట రివిట్‌మెంట్ కొంత కుంగింది. 2017 నాటికి ఆ రివిట్‌మెంట్ సుమారు 100 మీటర్ల కుంగిపోయింది. ఆనాడే దీనికి మరమ్మతులు చేయాల్సింది. కానీ కేవలం ఇసుక సంచులతో వేసి వదిలేశారు. ఆ రోజు కుంగిన బండ్‌కు మరమ్మతులు చేసి ఉంటే ఈ రోజు సాగు, తాగు నీటిని ఇబ్బంది లేకుండా ఉండేది. నాటి ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఆయకట్టు రైతులు నాలుగేళ్లుగా నీరందక ఇబ్బందులు పడుతున్నారు.

ఫౌండేషన్‌లోనే లోపాలు

కర్నూలు–కడప కాలువ నీటిని తాత్కాలికంగా నిల్వ చేసేందుకు రిజర్వాయర్లు లేవు. తుంగభద్ర నదిలో నీటి లభ్యత తగ్గిపోతుండడంతో రబీ సీజన్‌లో చివరి ఆయకట్టుకు సాగు నీరు, తాగు నీటికి కోసం ఇబ్బందులు తలెత్తుతున్నాయి. దీంతో చివరి ఆయకట్టుకు స్థిరీకరించేందుకు ఓ రిజర్వాయర్ నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. 1985 సంవత్సరంలో అలగనూరు రిజర్వాయర్ రూ.3.06 కోట్లకు కేవలం పరిపాలన ఆమోదం తెలుపుతూ జీఓ ఎం.ఎస్ నెంబరు 327 జారీ చేశారు. అయితే ఆ తరువాత 1993 వరకు ఎవరూ పట్టించుకోలేదు. ఈ సమయంలో కేసీ కెనల్‌ను జైకా నిధులతో ఆధునీకరించే పనుల్లో భాగంగా రూ.59.90 కోట్లతో రిజర్వాయర్‌ను చేపట్టారు. పనులు ఆలస్యమై 2004లో పూర్తయ్యాయి. కోర్టు కేసుల కారణంగా ఎర్త్ బండ్ చాలా కాలం పాటు ఆగిపోవడం, లోతైన కొండగట్టు పోర్షన్‌లో నేల స్థాయి కంటే తక్కువ పొరల కుదింపు జరుగలేదు. ఈ రిజర్వాయర్ పనులు జరుగుతున్న సమయంలో గడివేముల నుంచి రోళ్ళపాడు గ్రామానికి వెళ్లేందుకు ఉన్న రోడ్డును తొలగించకుండా, ఎలాంటి ట్రెంచెస్ వేయకుండానే నిర్మాణం చేపట్టారనే విమర్శలు ఉన్నాయి. నిపుణుల కమిటీ సైతం ఇదే అనుమానాన్ని వ్యక్తం చేసింది. రోడ్డు ఉన్న ప్రాంతం, గతంలో ఇక్కడ ఉండే చెరువులోకి నీరు వచ్చేందుకు ఉండే వాగు మట్టిని తొలగించకపోవడంతోనే బండ్ కుంగిందని తెలుస్తోంది. రిజర్వాయర్ రిజర్వాయర్ లోపల వైపునకు 2.5 కి.మీ నుంచి 2.65 కి.మీ, 2.75 నుంచి 2.85 కి.మీ, 2.9 కి.మీ నుంచి 3.00 కి.మీ, 3.15 నుంచి 3.25 కి.మీ వరకు, పైభాగంలో 2.65 కి.మీ నుంచి 2.75 కి.మీ వరకు బండ్ కుంగింది. దిగువ భాగంలో కూడా కొన్ని చోట్ల నీరు సీపేజ్ అవుతున్నట్లు కూడా గుర్తించారు. కింది స్థాయి నుంచి బండ్‌ను బలోపేతం చేయనున్నారు.